


షణ్ముఖ
SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152




సంపుటి : 3 సంచిక : 31 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 01 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 31 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 01 February 2026 PAGES : 8 PRICE : 3/-


## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపాకు క్లీన్‌చీట్ రాలేదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. ఈ అంశంపై పయ్యావుల మీడియాతో మాట్లాడారు."లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉంది. జంతు అవశేషాలు ఉన్నాయని ఎన్డీడీబీ నిర్ధరణ చేసిన అంశమే సీఎం చంద్రబాబు మాట్లాడారు. -మిగతా 2లో

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో అందరూ పాల్గొనాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

వచ్చే నెల 2న ప్రారంభించనున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలోని అన్ని విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. అనంతపురం జిల్లా బండ్లపల్లిలో సోమవారం యాత్ర ప్రారంభించనున్న నేపథ్యంలో విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో జిల్లాల అధ్యక్షులు, ఇన్‌ఛార్జులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్య దర్శులు, అనుబంధ విభాగాల ప్రతినిధులతో షర్మిల శుక్రవారం సమావేశ మయ్యారు. ఉపాధి హామీ పథకంతో కలిగే లబ్ధి, కేంద్రం తాజాగా తెచ్చిన -మిగతా 2లో

# విద్యార్థులూ.. ఆవిష్కరణలపై దృష్టి పెట్టండి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయమైన మార్పులు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఆలోచన విధానాన్ని మెరుగు పరుచుకున్నప్పుడే ఎంచుకున్న రంగంలో రాణించవచ్చన్నారు. సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పంలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిరోజు గుడుపల్లెలోని అగస్త్య విద్యాచల్‌ను సందర్శించారు. ప్రాంగణంలో రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్, ఒబెరాయ్ విజిటర్స్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఆడిటోరియంలో విద్యార్థుల మధ్య కూర్చుని అగస్త్య సంస్థ చేపడుతున్న కార్యక్రమాల వీడియోను వీక్షించారు. విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.



సీఎం చంద్రబాబుకు ఉన్నితో తయారుచేసిన బొకేను అందజేస్తున్న విద్యార్థులు బాలాజీ, కార్తిక

కుప్పంలో హంద్రీ-నీవా జలాలతో నిండిన చెరువుకు సీఎం జలహారతి ఇచ్చారు. కంగుందిలో హెరిటేజ్ విలేజ్- బౌల్డరింగ్ పార్కును ప్రారంభించారు. పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన 32 హోంస్టేలు, 9 టెంట్ అకామిడేషన్లను పరిశీలించారు. పట్టణంలోని 'స్వర్ణ నవ దిశ కేంద్రం' పేరుతో ఏర్పాటు చేసిన కో-వర్కింగ్ స్పేస్ కేంద్రం, ఆదిత్య బిర్లా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. శనివారం బెగ్గిలిపల్లె పంచాయతీలో సామాజిక పింఛన్లను చంద్రబాబు -మిగతా 2లో

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 31)



పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ప్రయోజనాలు పొందడం కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, అవినీతిని వ్యవస్థీకృతం చేయడం, సరిహద్దు భద్రతా చర్యలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడమేనని మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బ్యారక్‌పుర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. తాము అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో సరిహద్దు కంచె వేస్తామన్నారు.

"పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లు జరుగుతున్న తీరు దేశమంతటికీ ప్రధాన సమస్యగా మారింది. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించడం లేదు. ఎందుకంటే.. చొరబాటుదారులను ఆ పార్టీ ఓటు బ్యాంకుగా చూస్తోంది. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోవడం లేదు. దీంతో నకిలీ ప్రతాలతో వాళ్లంతా దేశమంతా వెళ్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో దేశ భద్రత కోసం బెంగాల్‌లో భాజపా గెలుపు ఎంతో అవసరం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## కూటమిలో విభేదాలకు వైకాపా విశ్వప్రయత్నాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

'కోడికత్తి, బాబాయి హత్య, గులకరాయి ఘటనలు చూశాం. కల్తీ నెయ్యి, కల్తీ మద్యంలకు పాల్పడింది వైకాపానే. అయినా తెదేపాపై నెపం వేస్తోంది. ఈ విషయంలో జగన్ అద్భుత నటుడు. వారి డ్రామాలపై మనమంతా అప్రమత్తంగా ఉండాలి' అని పార్టీ శ్రేణులకు తెదేపా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. శుక్రవారం కాకినాడ శివారు పనసపాడులో జరిగిన కాకినాడ గ్రామీణ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కూటమిలో విభేదాలు సృష్టించేందుకు వైకాపా తీవ్రంగా యత్నిస్తోంది. దీన్ని మూడు పార్టీలూ కలిసి ఎదుర్కోవ్వాలి' అని సూచించారు.

### తిరుమల లడ్డూపై వైకాపా డ్రామాలు

'శ్రీవారి లడ్డూకు కల్తీ నెయ్యి సరఫరాపై వాస్తవాలు జనానికి తెలియాలి. 2019 వరకు నాణ్యమైన నెయ్యిని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి కొనేవారు. వైకాపా అధికారంలోకి వచ్చాక చిన్నచిన్న కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారు. 2022లో నమూనాలు పరీక్షిస్తే ఫెయిల్ అయ్యాయి. ఆ నివేదికను తొక్కిపెట్టారు. లడ్డూలో నాణ్యతలేమిపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పాం. సామాజిక మాధ్యమాల్లో చాలామంది వీడియోలు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని నమూనాలను పరీక్షించగా జంతు కొవ్వు కలిసిందని, వెజిటబుల్ ఆయిల్ ఉందని తేలింది. మొన్నటి ఛార్జిషీట్‌లోనూ 35వ పేజీలో చాలా స్పష్టంగా సీబీఐ చెప్పింది. వైకాపా ఇప్పుడు కొత్త డ్రామా ఆడుతోంద'ని లోకేశ్ మండిపడ్డారు. -మిగతా 2లో

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది: జగన్

అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియా... ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు. రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. -మిగతా 2లో

## 22ఏ భూముల సమస్యపై త్వరలో విధాన ప్రకటన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

రైతులు తరచూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా 22ఏ భూముల సమస్యకు పరిష్కారం చూపాలని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉన్నతాధికారులకు సూచించారు. వీటిపై త్వరలో విధాన ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై ఆయన సీసీఎల్ఏ -మిగతా 2లో

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 31)

వైసీపీ నేత అంబటి రాంబాబుపై ఏపీ మంత్రి పార్థసారథి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని అన్నారు. ఆయన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు -మిగతా 2లో

## పేదలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించాలి: కపిల్ సిబల్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 31)

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. గురువారం ఏకంగా 92 మార్క్‌ను తాకి, సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రూపాయి విలువ ఇంత క్షీణిస్తున్నప్పటికీ దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు, రూపాయి రేటు డాలర్‌కు 63 ఉండగా, ఇప్పుడు ప్రస్తుతం 92 అయ్యిందన్నారు. అయినప్పటికీ దీనిపై ప్రధాని నోరు -మిగతా 2లో



## బాపట్ల జిల్లాకు నూతన జిల్లా గనులు, భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి శ్రీనివాస్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 31)

బాపట్ల జిల్లాకు నూతన జిల్లా గనులు , భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా గనులు, భూగర్భ శాస్త్ర కార్యాలయంలో అసిస్టెంట్ జియాలజిస్ట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాస్ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధితో పాటు ఖనిజ వనరుల సంరక్షణ, అక్రమ తవ్వకాల నియంత్రణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జి శ్రీనివాస్ బాపట్లలోని డిఎండిజిఓ కార్యాలయంలో విధులు చేపట్టారు.

## ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బరురి మాణిక్య శాస్త్రి సేవలు మరువరానివి

మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 31)

మండల కేంద్రమైన మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బరురి మాణిక్య శాస్త్రి సేవలు మరువరానివనీ మాజీ జడ్పిటిసి సభ్యులు తొల్లూరి నరసింహారావు కొనియాడారు,శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాణిక్య శాస్త్రి పదవి విరమణ చేసిన సందర్భంగా అత్యంత వైభవంగా సభ నిర్వహించారు, ఈసందర్భంగా మాణిక్య శాస్త్రి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, సీనియర్ జర్నలిస్ట్ కొనిదేనా కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో 23వ డివిజన్ నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఒంగోలు నగరం, 23వ డివిజన్ నందు డివిజన్ నాయకులు పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేసారు. ప్రజల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ సామాజిక భద్రత పెన్షన్లు ప్రతి నెల పెన్షన్ లబ్ధిదారులందరికీ పెన్షన్ అందజేస్తున్నాం అని డివిజన్ నాయకులు తెలపటం జరిగింది. ఈ పెన్షన్ డబ్బులతో అవసరాలకు , మందులకు ఎంతో ఉపయోగపడుతుందని పెన్షన్ లబ్దిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకురాలు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం ,డివిజన్ యువ నాయకులు, ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంచాల హనుమంతరావు , డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ అక్బర్ బాషా , 106 బూత్ ఇంచార్జి షేక్ అష్రఫ్ అబ్దుల్లా , 107 బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము, సచివాయం అడ్మిన్ నాగలక్ష్మి , వెల్ఫేర్ సెక్రటరీ విజయ లక్ష్మీ , వార్డు పోలీస్ దీపిక , ప్లానింగ్ సెక్రెటరీ వసుంధర , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## విద్యార్థులూ.. ఆవిష్కరణలపై దృష్టి పెట్టండి

పంపిణీ చేయనున్నారు. 24 గంటల వ్యవధిలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసిన సందర్భంగా 'గిన్నిస్ వరల్డ్ రికార్డు' ధ్రువపత్రం అందించే కార్యక్రమంలోనూ పాల్గొంటారు. కుప్పంలో రూ.675.24 కోట్లతో ఏర్పాటయ్యే ఏడు నూతన పరిశ్రమలకు ఎంవోయూలు కుదుర్చుకుంటారు.

**భావి భారతంపై యువత ఆలోచించాలి**

'అగస్త్య వ్యవస్థాపకుడు రామ్‌జీ రాఘవన్‌తో నాకు 25 ఏళ్లుగా పరిచయం ఉంది. శాస్త్ర, సాంకేతిక రంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మంచి విజ్ఞాన కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. శ్రీహరికోట సమీపంలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను నెలకొల్పాం. భావి భారతంపై యువత ఆలోచించాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కంగుందిలో తొమ్మిదో తరగతి విద్యార్థి బాలాజీ, ఏడో తరగతి విద్యార్థిని కార్తిక ఉన్ని వస్తువులను ప్రదర్శించారు. యూట్యూబ్‌లో చూసి తయారీని నేర్చుకున్నట్లు సీఎంకు చెప్పారు. ఆ బొకేలను చంద్రబాబుకు ఇవ్వగా.. ఆయన వాటి ధర ఎంత అని అడిగారు. మీకు ఉచితమని పిల్లలు చెప్పగా, 'మామూలుగా ఎంతకు అమ్ముతావు' అని ప్రశ్నించారు. రూ.200 అని చెప్పగా, పిల్లలకు రూ.10 వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి తన సిబ్బందికి సూచించారు.

## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే: మంత్రి పయ్యావుల

ఇదే అంశం సిట్ అనుబంధ ఛార్జ్‌షీట్ 35వ పేజీలోనూ స్పష్టంగా ఉంది"

"కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా?" అని మంత్రి పయ్యావుల అన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో అందరూ పాల్గొనాలి

వీబీ జీ రామ్‌జీ ద్వారా జరిగే నష్టాన్ని యాత్రలో ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిద్దామని పేర్కొన్నారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం పేదల కోసం తీసుకొచ్చిన పథకాలను ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం కక్షపూరితంగా తొలగిస్తోందని షర్మిల మండిపడ్డారు. రాష్ట్రాలకు సైతం భారంగా మారిన వీబీ జీ రామ్ జీ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ నేతలు కొప్పుల రాజు, జేడీ శీలం, ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల సమస్యపై త్వరలో విధాన ప్రకటన

కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. 'మంత్రివర్గ ఉపసంఘంలో 22ఏ భూములపై చర్చించాం. ఉన్నతాధికారుల స్థాయిలో దీనిపై ఒక విధానం రూపొందిస్తే తర్వాత ప్రభుత్వస్థాయిలో చర్చించి.. నిర్ణయం తీసుకుంటాం' అని సత్యప్రసాద్ పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్‌లతో మంచి ఫలితాలు వస్తున్నాయని.. వాటిని మరింత సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. 'ఫిబ్రవరి 2 నుంచి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేపట్టాలి. వాటిలో తప్పులు ఉండటానికి వీల్లేదు. కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చే ముందే భూయజమానులకు వివరాలు చూపించి.. వారి అనుమతితోనే ముద్రణకు పంపాలి. ఒకసారి పుస్తకం ముద్రించాక అందులో తప్పులు ఉండకూడదు' అని స్పష్టం చేశారు. రీసర్వే సమయంలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకూడదని.. రైతుల్ని భాగస్వాములుగా చేయాలని మంత్రి సత్యప్రసాద్ ఆదేశించారు. 'రీసర్వే కాల పరిమితిని 140 రోజులకు పెంచుతూ కొత్త ఎస్‌ఓపీ విడుదల చేశాం. తగినంత సమయం ఇస్తున్నాం. దాని ప్రకారమే రీసర్వే చేయాలి. రైతులు అందుబాటులో లేకుంటే సర్వే వాయిదా వేసి.. వారు వచ్చాకే నిర్వహించాలి' అని నిర్దేశించారు.

## కూటమిలో విభేదాలకు వైకాపా విశ్వప్రయత్నాలు

**తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం**

'మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య మనకు స్ఫూర్తి. అతని కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి నెగ్గించాం. కౌన్సిల్‌లో వైకాపా నేతలు అడ్డుకున్నారు. వచ్చే సమావేశాల్లో అక్కడా బిల్లు పాస్ చేసి, అతనికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తీసుకుంటా' అని లోకేశ్ హామీ ఇచ్చారు. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ద్వారా 8 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, కోరమాండల్ విస్తరణతో మరో 8 వేల మందికి అదనంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. వలసపాకలలో రూ.32 కోట్లు వెచ్చించి 60 పడకలతో నిర్మించిన కోరమాండల్ ఆసుపత్రి నూతన భవనాన్ని మంత్రి లోకేశ్ ప్రారంభించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయి

విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అంబటి రాంబాబు తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. అంబటి రాంబాబు చరిత్ర ఏమిటో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఇలాంటి వ్యక్తి చేసిన అసభ్యకర వ్యాఖ్యలు చంద్రబాబు ఔన్నత్యాన్ని తాకలేవని చెప్పారు. అంబటి వాడిన పదజాలాన్ని ఆయన భార్యాబిడ్డలు కూడా ఛీకొడతారని అన్నారు. జగన్ భార్య భారతి గురించి మాట్లాడిన టీడీపీ నేతను అరెస్ట్ చేయించి రిమాండ్ కు పంపామని... ఇప్పుడు అంబటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ అనేది రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా? అని ప్రశ్నించారు.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది: జగన్

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## పేదలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించాలి: కపిల్ సిబల్

మెదపట్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సిబల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఏడాది అనుకుంటున్నానని.. కానీ గత 11ఏళ్లుగా ఆ విధంగా జరగట్లేదని సిబల్ అన్నారు. ఆదివారం ప్రవేశపెట్టే బడ్జెట్ అయినా పేదల బాధను తగ్గించి, ఆనందాన్ని పెంచుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని అన్నారు. అందుకు అనుగుణంగానే పేద ప్రజల అభివృద్ధి, తక్కువ నిధులు ఉన్న రాష్ట్రాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

## హిందూత్వ, ఫాసిజానికి ప్రత్యామ్నాయంగా సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయత అవసరం

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ఒంగోలు సుందరయ్య భవనం నందు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రఖ్యాత ఆర్థికవేత్త, జవహర లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఎమరిటస్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ రచించిన "మహాత్మా గాంధీ గురించి మరోసారి" అనే పుస్తకాన్ని కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి ఆవిష్కరిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో హిందూత్వ శక్తులు స్వాతంత్ర్యోద్యమ జాతీయతను తమదైనట్టు వక్రీకరిస్తూ, తమకు భిన్నంగా మాట్లాడేవారిని 'దేశద్రోహులు'గా ముద్ర వేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్ర లేని శక్తులు, ఆ పోరాటానికి తామే వారసులమని చెప్పుకోవడం చరిత్రపై జరుగుతున్న తీవ్రమైన అవమానమని పేర్కొన్నారు. యూరోపియన్ బూర్జువా జాతీయవాదం, వలసాధిపత్య వ్యతిరేకంగా భారతదేశంలో ఎదిగిన అందరినీ కలుపుకునే జాతీయత ఈ రెండింటినీ ఒకటిగా చూపించే ప్రయత్నం జరుగుతోందని, ఇది హిందూత్వ ఫాసిజానికి ప్రధాన ఆయుధంగా మారిందని టి. రమాదేవి తెలిపారు. భారత స్వాతంత్ర్యోద్యమం నుండి పుట్టిన జాతీయత ప్రజల ప్రయోజనాలనే జాతి ప్రయోజనాలుగా చూసిందని, మైనారిటీలను శత్రువులుగా చూపించలేదని, ప్రపంచంలోని ఇతర వలసవాద వ్యతిరేక ఉద్యమాలతో సంఘీభావం వ్యక్తం చేసిందని ఆమె వివరించారు. స్వాతంత్ర్యానంతరం నయా ఉదారవాద విధానాలు, కార్పొరేట్--ద్రవ్యపెట్టుబడి శక్తులు బలపడటంతో యూరోపియన్ తరహా బూర్జువా జాతీయత మళ్లీ రుద్దబడుతోందని, దీనికి హిందూత్వ శక్తులు రాజకీయ ముఖచిత్రంగా మారాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో గాంధీ, టాగోర్, అంబేద్కర్, నెహ్రూ మధ్య జరిగిన జాతీయతపై చర్చలను తిరిగి అధ్యయనం చేయడం అత్యంత అవసరమని, ముఖ్యంగా సామ్రాజ్యవాద వ్యతిరేక, లౌకిక, అందరినీ కలుపుకునే గాంధీ ఆలోచనలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అన్నారు. 2004లో సహమత్ ప్రచురించిన ఈ గ్రంథాన్ని, హిందూత్వ ఫాసిజం మరింత బలపడుతున్న నేటి సందర్భంలో మళ్లీ ప్రచురించడం అత్యంత సమయోచితమని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతను కాపాడే పోరాటాలకు ఈ పుస్తకం మేధో ఆయుధంగా నిలుస్తుందని టి. రమాదేవి తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సయ్యద్ హనీఫ్, జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, ఎం రమేష్, డి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## 6ఏ కేసు నమోదు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

శనివారం తెల్లవారుజామున ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్పీ కొల్లి శ్రీనివాసరావుకి రాబడిన సమాచారం మేరకు ఒంగోలు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాఘవ రావు, హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్, దర్శి ఈడీటీ రాధాకృష్ణ, సిబ్బంది దర్శి మండలం చలివేంద్రం గ్రామ సమీపంలోని వైవీ కాలనీరోడ్డు జంక్షన్ వద్ద ఏపీ 27టీవై 4077 అను బొలెరో వాహనంను ఆపి తనిఖీ చేయగా అందులో బియ్యం కలిగిన 70 గన్నీ బస్తాలు కలవు. వాహన డ్రైవర్ పొసేపల్లి శివరావు ఏ శివ అను అతను అక్రమంగా బియ్యంను గ్రామలలో సేకరించి అధిక ధరలకు అమ్ముకొను చున్నట్లు గుర్తించి మధ్యవర్తి నామాను రూపొందించి అతని పై దర్శి పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు , జీజ కోర్టులో 6ఏ కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడిన 70 బస్తాలను (50 )కస్టడీ నిమిత్తం దొనకొండ ఎంఎల్ఎస్ పాయింట్ నకు, వాహనంను పీఎస్ నందు అప్పగించారు. ఈ తనిఖీ లలో విజిలెన్స్ సీఐ రాఘవరావు, ఈడీటీ రాధాకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

01.02.26 ఆదివారం


## ఇంటర్మీడియట్‌తో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదు

- ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలి
- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- పేద విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం
- లోకేశ్ విద్యాశాఖ మంత్రి కావటం విద్యార్థుల అదృష్టం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి






(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 31)

ఇంటర్మీడియట్ తో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 48 వ వార్సికోత్సవానికి ముఖ్య అతిధులుగా మంత్రి డిఎస్ బీవీ స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సంధర్బంగా విద్యార్థులకు వీరు ఇరువురు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ మీడియట్ స్థాయి నుంచే ఉన్నత ఉధ్యోగ లక్ష సాధనే ధ్యేయంగా కష్టపడి చదవాలి. ఎంసెట్, ఎంబీబీఎస్ తో పాటు డిల్లీ సెంట్రల్ యూనివర్సిటీలో కోర్సులకు వెళ్తే విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయి. ఇంటర్ తర్వాత ఉన్నత స్థాయి కోర్సులకు లెక్చరర్లు తగిన విధంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. చదువులో వెనుబడిన విద్యార్థుల్ని (తరువాయి 4లో...)

# నాయకులే అర్జీదారులు

- సగం సమస్యలు అధికార పార్టీ నేతలవే
- అధికారుల పనితీరుకు అద్దం పట్టిన ప్రజాదర్బార్
- రెవెన్యూలో ఏళ్ళ తరబడి
- సమస్యల కోసం తిప్పుతున్నారంటూ ఫిర్యాదు
- ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై మండిపడ్డ ఎమ్మెల్యే కందుల
- ప్రజాదర్బార్‌కు 134 అర్జీలు... 30 శాతం అర్జీలు తక్షణ పరిష్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)

అధికార పార్టీలో నాయకులుగా చలామణి అవుతున్న వారే అధికంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఏకరువు పెట్టారు. వాస్తవానికి ప్రజాదర్బార్ అనేది ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా విని వాటిని పరిష్కరిస్తారు. కాని శనివారం పొదిలిలో జరిగిన ప్రజాదర్బార్‌లో అధికార పార్టీ నాయకులే మా సమస్యలను పరిష్కరించాలని కోరడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఓ దశలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సైతం నాయకులే అర్జీలు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. మండలంలో అధికారులు పని చేస్తే తాము ఇలా ప్రజాదర్బార్‌లో సమస్యలతో కూడిన అర్జీలు తెచ్చేవారము కాదని వారు పేర్కొనడం విశేషం. ఈ ప్రజాదర్బార్ చూసిన ప్రతి ఒక్కరూ అధికారులు అధికార పార్టీ నాయకులకు ఏ విధంగా పని చేస్తుందో స్పష్టమవుతుందని చర్చించుకోవడం గమనార్హం. ప్రధానంగా సాగర్‌కుళాయిలు, మంచి నీరు, డ్రైనేజీ సమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని పదుల సంఖ్యలో అర్జీలు అందాయి. ఓ దశలో కమిషనర్ మారుతీరావు పై ఆగ్రహించారు. చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించకపోతే ఎలా అని మండిపడ్డారు. అదే విధంగా మండల సర్వేయర్ ఓ అర్జీదారుడికి సర్వేచేసి స్థలాన్ని చూపాలంటే రూ.40 వేలు లంచం అడిగారని లిఖిత పూర్వక ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ అర్జీ పై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నువ్వు లంచం అడిగావనే విషయాన్ని అర్జీదారుడు ఇచ్చిన ఫిర్యాదును సిఎంఓ కార్యాలయానికి పంపిస్తే నీ మీద విచారణకు ఆదేశిస్తారన్నారు. అలా కాకుండా సంవత్సరాలు తిప్పకుండా తక్షణమే వారి పని చేసి ప్రజల మన్ననలు అందుకోవాలన్నారు. ఓ కుటుంబ పెద్ద తనకున్న 18 ఎకరాల పొలాన్ని తన పెద్ద అల్లుడు స్వాధీనం చేసుకుని నన్ను బయటకు గెంటేశాడన్నారు. గతంలో తన పై దాడి కూడా చేశారన్నారు. ఈ విషయం పై స్పందించిన ఎమ్మెల్యే కందుల అక్కడే ఉన్న కొనకనమిట్ల ఎస్ఐ శ్రీకాంత్ ను పిలిచి ఆ పెద్దాయన ఇద్దరు అల్లుళ్ళను పిలిపించి ఎంతో కొంత పొలం పెద్దాయనకు ఇప్పించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి పింఛన్లు విడుదల చేయకపోవడంతో అర్హులైన వితంతువులు, వృద్ధులు గత కొద్ది నెలలుగా గ్రామ సచివాలయాల చుట్టూ తిరుగుతున్నామని పలువురు వృద్ధులు తెలిపారు. అదే విధంగా ఇళ్ల పట్టాల సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల కోసం వరి కొంతమంది దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై కూడా భారీగా వచ్చాయి. భూమి ఆన్లైన్ చేయడం,రీ సర్వే అనంతరం భూమి కొలతలలో తేడా రావడం, ఫీల్డ్ మీద ఉన్న వారికి రాకపోవడం వంటి సమస్యలతో అర్జీలు వచ్చాయి. నీటి సంబంధించి పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు వీధిలో ఉన్న మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తవ బజారుకి సాగర్ మంచినీళ్లు కావాలని అర్జీ ఇచ్చారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి పింఛన్లు విడుదల చేయకపోవడంతో అర్హులైన వితంతువులు, వృద్ధులు గత కొద్ది నెలలుగా గ్రామ సచివాలయాల చుట్టూ తిరుగుతున్నామని పలువురు వృద్ధులు తెలిపారు. అదే విధంగా ఇళ్ల పట్టాల సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల కోసం వరి కొంతమంది దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై కూడా భారీగా వచ్చాయి. భూమి ఆన్లైన్ చేయడం,రీ సర్వే అనంతరం భూమి కొలతలలో తేడా రావడం, ఫీల్డ్ మీద ఉన్న



వారికి రాకపోవడం వంటి సమస్యలతో అర్జీలు వచ్చాయి. నీటి సంబంధించి పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు వీధిలో ఉన్న మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తవ బజారుకి సాగర్ మంచినీళ్లు కావాలని అర్జీ ఇచ్చారు. ఒంగోలు రోడ్‌లో బృందావనం అపార్ట్మెంట్ వాసులు తమ అపార్ట్మెంట్ నుంచి మురుగు నీరు బయటకు పోక అవస్థలు పడుతున్నామని కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. గత మున్సిపల్ కమిషనర్ ఉన్నప్పుడు మురుగనీరు పారించేందుకు అవసరమైన సామాగ్రిని రెండు లక్షల రూపాయలతో కొనుగోలు చేసి పెట్టామని వారు ఈ సందర్భంగా సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ప్రత్యేక నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే కందుల మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బ్రహ్మం గారి మఠానికి చెందిన భూమి ఆక్రమించి అడితి నిర్వహిస్తున్నారని, దీన్ని తొలగించే విషయం పై స్పష్టమైన ఆదేశాలను అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆకుపాటి లక్ష్మణ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని తాహశిల్దార్ కృష్ణారెడ్డికి సూచించారు. పట్టణంలో మురుగు కాలువలు, వాగులు ఆక్రమించిన వాటిని తొలగించాలని కమిషనర్ మారుతి రావుకు సూచించారు. ఇలా కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు.

మొత్తంగా 134 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వచ్చే సమస్యల పై అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించడం లేదా పరిష్కారానికి అవసరమైన సమయాన్ని సూచిస్తూ అధికారులకు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అధికారులకు పర్యవేక్షణ చేసే విధంగా సూచనలిస్తున్నామన్నారు. ఇక నుంచి ప్రతి 15 రోజులకోసారి ఓ మండలంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా 134 దరఖాస్తులు వచ్చాయని తాహాసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎంతో ఓపికగా దాదాపు అన్ని అర్జీలను పరిశీలించి అధికారులకు వాటి పరిష్కా రానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఏ మారుతీరావు, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, (తరువాయి 4లో...)

## మీడియా నిజ నిర్ధారణ వాస్తవాలను మాత్రమే వెలుగులోకి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 31)

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా నిజ నిర్ధరణతో వాస్తవాలను మాత్రమే వెలుగులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. సి రాఘవాచారి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాలోని విలేకరులకు పునఃశ్చరణ తరగతులు శనివారం స్థానిక కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపంలో జరిగాయి. కార్యక్రమాన్ని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాజు చిత్ర పటం వద్ద పుష్ప గుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన డైరీలను కలెక్టర్ విడుదల చేశారు. సమాజాన్ని మేల్కొలిపి, మంచి విషయాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత పాత్రికేయులపై ఉందని కలెక్టర్ చెప్పారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం వారికే సాధ్యమన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నవీకరణ, వేగంతో పని చేయడం అలవర్చుకోవాలన్నారు. అకాడమీ నిర్వహించే ఈ శిక్షణ తరగతులు మంచి దృక్పథాన్ని, మీకు నూతన ఆలోచనలు నింపుతాయన్నారు. వృత్తి నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయన్నారు. నైతిక విలువలను పాటిస్తూ ప్రజలకు మంచి సూచనలు ఇవ్వాలన్నారు. సామాజిక (తరువాయి 4లో...)

## తిరుమల లడ్డు తయారీలో కల్తీ ముమ్మాటికి నిజం

- ఒక్క శాతం కూడా మంచి నెయ్యి వాడలేదు - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- దేవుళ్ళతో పెట్టుకున్నారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారు
- ఉనికి కోసమే వైసీపీ నేతల ఆరాటం
- లోకేష్ నాయకత్వంలో అభివృద్ధిలో ముందడుగు
- సూపర్ సిక్స్ అమలులో ఏపీ టాప్
- వేగవంతమైన అభివృద్ధికి చిరునామాగా కందుకూరు
- మీడియా సమావేశంలో మంత్రి ఆనం, ఎమ్మెల్యే ఇంటూరి, బీద రవిచంద్ర, దివి శివరాం

4



## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 31)

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో (తరువాయి 4లో...)



## అర్హులైన 290 మంది పాత్రికేయులకు అక్రిడేషన్లు మంజూరు

### రెండో విడతలో మార్కాపురం జిల్లా అక్రిడేషన్లు మంజూరు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

జిల్లాలో పని చేస్తున్న అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి రాజాబాబు చెప్పారు. కలెక్టరేట్లో శనివారం ఆయన అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం జరిగింది. అక్రిడేషన్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 84 లోని నిబంధనలను (తరువాయి 4లో...)



## అర్హులైన 290 మంది పాత్రికేయులకు అక్రిడేషన్లు మంజూరు





జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ రమేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన 290 మంది పాత్రికేయులకు తొలి విడతలో అక్రిడేషన్లు మంజూరు చేయాలని కమిటీ నిర్ణయించింది. ప్రకాశం నుంచి వేరుపడి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడడం, అదేవిధంగా కందుకూరు, అద్దంకి నియోజక వర్గాలు ప్రకాశం జిల్లాలో విలీనం కావడం వలన అక్రిడేషన్ల వెబ్సైట్లో ఆ వివరాలు పూర్తిస్థాయిలో మ్యాపింగ్ కాలేదు. దీని పై ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చాక మిగిలిన దరఖాస్తులను తదుపరి సమావేశంలో పరిశీలించేందుకు కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పాత్రికేయులు ఎన్వి రమణ, గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎం వెంకట రమణ, మేకపాటి మాల్యాద్రి, ఎ సుబ్బారావు, సి ఆనంద్ బాబు, బి వెంకట్రావు, సిహెచ్ సుధాకర్, సి మల్లికార్జున, కె శ్రీనివాసులు, బి రవికృష్ణ ప్రసాద్, ఎన్ జనార్ధన్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, కార్మికశాఖ సహాయ కమీషనర్ దుర్గ భవాని, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఆర్టిసి పర్సనల్ ఆఫీసర్ ఓ శ్రీనివాసులు, డివిజనల్ పిఆర్ఓ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నాయకులే అర్జీదారులు



జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, పొదిలి ఏఎంసి



డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, పోలేరమ్మ ఆలయ ఛైర్మన్ ముని శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్‌తో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదు





గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. లోకేశ్ విద్యాశాఖ మంత్రి కావటం విద్యార్థుల అదృష్టం. పుస్తకాల నుంచి యూనిఫామ్ వరకు విద్యార్థులకు అందించే ప్రతి వస్తువును మంత్రి లోకేశ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ సకాలంలో చెల్లిస్తున్నాం, కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని విద్యార్థులు, తల్లితండ్రులు నమ్మెదు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు సీఎం చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇప్పించి వారికి ఉఫాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడిక్కడ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆయన కుమారుడు అన్నా కృష్ణ చైతన్య తమ కుటుంబ సభ్యులతో కలిసి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని మార్కాపురం జిల్లా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## మీడియా నిజ నిర్ధారణ వాస్తవాలను మాత్రమే వెలుగులోకి తీసుకురావాలి









మాధ్యమాలతో సమాచారం క్షణాల్లో వ్యాపిస్తోందని, వేగంతో పాటు కచ్చితత్వమైన సమాచారం ప్రజలకు ఇస్తే మీపై విశ్వసనీయత పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బాపట్లలో విలేఖరులకు పునశ్చరణ శిక్షణ తరగతులు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. ఇలాంటివి మరిన్ని తరచూ జరగాలన్నారు. నిజనిర్ధారణ లేకుండా ప్రచరితం, ప్రసారమయ్యే వార్తలు, కథనాలు సమాజానికి నష్టం కలిగించే అవకాశం ఉందన్నారు. శిక్షణలతో మీరు నేర్చుకునే అంశాలలో అధికారిక సమాచార వనరుల వినియోగం, వృత్తి నైతికత రోజువారీ పనిలో నైపుణ్యత సాధించాలన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు కానీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం అన్నారు. ఆ విశ్వాసం ఒక్కసారి పోతే తిరిగి తెచ్చుకోవడం చాలా కష్టం అని, బాధ్యతతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వృత్తిలో నిమగ్నమై, పనిచేస్తున్న మీడియా ప్రతినిధులు మీ ప్రాణాలు, మీ కుటుంబం బాధ్యతను గమనించాలన్నారు. ఇటీవల బాపట్లకు చెందిన ఒక జర్నలిస్టు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం మనందరినీ కలచివేసిందన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి, రోడ్డుపై భద్రతా నియమాలు పాటించాలన్నారు. మీడియా ప్రతినిధులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గడిచిన 10 ఏళ్లలో పాత్రికేయులు ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ప్రోత్సాహం నాకు కొత్త ఉత్సాహాన్ని నింపాయన్నారు. జిల్లా అభివృద్ధిలో మీ కృషి ఉండాలని అప్పుడే జిల్లా అన్నింటిలోనూ బాగుంటుందని వివరించారు. నా తండ్రి ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం రెండేళ్ల పాటు పాత్రికేయుడిగా పని చేశారని గుర్తు చేశారు. పాత్రికేయ వృత్తిలో పరిపూర్ణలయ్యేందుకు నిరంతరం కృషి చేయాలని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు.

ఈ వృత్తిలో అధ్యయనం, సాధన ఎంతో అనుభవాన్ని పెంచుతుందన్నారు. భేష జాలు మాని వినమ్రతతో నిరంతరం విద్యార్థిగా నేర్చుకున్నప్పుడే మంచి పాత్రికేయునిగా సమాజంలో రాణించగలరని చెప్పారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు విస్తృతంగా వ్యాపించాయని, ఏ సంఘటన జరిగినా వాస్తవాలు లేకుండానే ప్రజలలో చక్కర్లు కొడుతున్నాయన్నారు. నిజ నిర్ధారణ తదుపరి వాటిని ప్రచురించడం, ప్రసారం చేయడం మీపై విశ్వసనీయతను పెంచుతుందనే విషయాలను గుర్తుంచుకోవాలన్నారు. మీ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి పునఃశ్చరణ శిక్షణలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను గౌరవించడం, సౌభ్రాతృత్వం కాపాడటం వృత్తిలో భాగమేనన్నారు. ప్రజలకు సేవ చేయడానికి, వారి హక్కులు పరిరక్షించడానికే ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థానంగా నిలిచిందని ఆయన వివరించారు. శిక్షణ తరగతులతో మీ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు చెప్పారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రశాంత రాజు కుటుంబానికి ఉపాధి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, విశాలాంధ్ర కార్యనిర్వాహక సంపాదకులు అజయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్, శ్రీశైలం రమేష్, అన్నవరపు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు తయారీలో కల్తీ ముమ్మాటికి నిజం

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 31)**

భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ ముమ్మాటికి నిజమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. కేవలం రసాయనాలు ఉపయోగించి తయారుచేసిన కల్తి నెయ్యిని లడ్డు తయారీలో ఉపయోగించారని, కనీసం ఒక్క శాతం కూడా మంచి నెయ్యిని వాడలేదని మంత్రి తెలిపారు. సిబిఐ మరియు సిట్ దర్యాప్తులో అధికారులు ఇదే తేల్చారని అన్నారు. కందుకూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అన్ని విధాలుగా దర్యాప్తు చేసి, కల్తీ నెయ్యి గుట్టు విప్పిందని మంత్రి ఆనం వెల్లడించారు. సిట్ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించిందని, కొద్దిరోజులు ఆగితే, స్కామ్ లో సూత్రధారులు ఎవరు, ఎంతెంత మింగేశారో లెక్కలు బయటికి వస్తాయన్నారు. అయితే వాస్తవాలను దాచిపెట్టి, వైసిపి పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని ఎన్నిసార్లు చెప్పినా, అది ఎప్పటికీ నిజం కాదని విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. విజయనగరం జిల్లా రామతీర్థంలో రాముడి విగ్రహంతల వేరు చేయడం, అంతర్వేది మరియు కొండ బిట్రగుంటలలో స్వామివారి రథాలను తగలబెట్టడం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల బొమ్మలు మాయం కావడం... వాటన్నిటిలో వైసిపి ప్రమేయం కచ్చితంగా ఉందన్నారు. దేవుళ్లతో పెట్టుకున్నారు కాబట్టి గత ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని రామనారాయణరెడ్డి చురకలు అంటించారు. రామబాణం ధాటికి వైసిపి విలవిలలాడడం గత ఎన్నికల్లో చూసామని, అయినప్పటికీ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి మారలేదని ఆనం విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర నేతలను వైసిపి నేతలు విచక్షణ రహితంగా విమర్శిస్తున్నారని, అలా మాట్లాడడానికి మీకు సిగ్గుందా అని ఆనం సూటిగా ప్రశ్నించారు. తాము కూడా అలాగే మాట్లాడగలమని, కానీ తమకు సంస్కారం అడ్డు వస్తోందని అన్నారు. ఇకనైనా నికృష్ట రాజకీయాలను జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని ఆయన హెచ్చరించారు. తమ కార్యకర్తలను వదిలిపెడితే మీ సంగతి తేలుస్తారని, టిడిపి కార్యకర్తల కాలిగోటికి కూడా సరిపోరని మంత్రి వ్యాఖ్యానించారు.

**సూపర్ సిక్స్ సక్సెస్ చేసాం :** కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అన్నింటిని దాదాపు నెరవేర్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాకు వెల్లడించారు. తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో ఒకేసారి రూ.10,500 కోట్లు జమ చేశామని చెప్పారు. ఇప్పటికే మూడు విడతలుగా ఉచిత సిలిండర్లు అందించామని చెప్పారు. అన్నదాత సుఖీభవ నిధులు మూడో విడత ఫిబ్రవరి మొదటి వారంలో అందించబోతున్నామన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏడాదికి రూ.1140 కోట్ల భారాన్ని కూటమి ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.32 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలను జనం నెత్తిన వేశారని, తాము ట్రూ అప్ చార్జీలను తగ్గిస్తున్నామని మంత్రి వివరించారు. ఏడాది 4 వేల కోట్లు తగ్గించగా, రాబోయే మూడేళ్లలో మొత్తం రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా చూస్తున్నామని చెప్పారు. ప్రకటించిన రోజు నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాలను పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానిదని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 63.26 లక్షల మందికి 2,739 కోట్ల పింఛన్లు మొత్తాన్ని నెలనెలా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో 2.2 లక్షల మందికి 95 కోట్లు, కందుకూరు నియోజకవర్గంలో 35 వేల మందికి 17 కోట్ల రూపాయల పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**ఆలయాల అభివృద్ధికి చర్యలు :** రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 27 వేల ఆలయాలు ఉన్నాయని, వాటిలో పురాతన ఆలయాలను బాగు చేయించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 150 ఆలయాల పునర్నిర్మాణానికి 1.85 కోట్లు, కందుకూరు నియోజకవర్గం లో 32 ఆలయాల కోసం 33 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5800 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు ప్రతినెల 10 వేల చొప్పున విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**వేగమైన అభివృద్ధి దిశగా కందుకూరు :** ఇప్పటివరకు అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గం ఒకటని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఇకనుంచి వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా మారబోతుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలతో బిపిసిఎల్, 50 వేల కోట్ల రూపాయలతో ఇండోసోల్ ప్రాజెక్ట్, ఇంకా పోర్టు కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. వాటి వల్ల భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. మాలకొండ పైకి రెండో ఘాట్ రోడ్డు ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ దేవస్థానం పైకి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం త్వరలోనే మొదలు కాబోతోందని మంత్రి రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అందుకోసం ప్రతిపాదనలు తయారయ్యాయని, మరో మూడు నెలల్లో నిధులు కూడా మంజూరు అవుతాయని మంత్రి చెప్పారు. కొండ పైన కొలువైన లక్ష్మీ అమ్మవారి ఆలయం పై కప్పు శిధిలావస్థకు చేరిన విషయం గురించి మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా నిపుణులను రప్పించి, పాత ఆలయ రూపాన్ని ఏమాత్రం మార్చుకుండా త్వరలో స్లాబు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కందుకూరు పట్టణంలో అంకమ్మ తల్లి ఆలయం గురించి మంత్రి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరిక మేరకు దేవాలయం చుట్టూ షాపుల నిర్మాణానికి అనుమతి ఇచ్చామని చెప్పారు. కొత్తగా నిర్మించిన షాపుల ద్వారా ఏడాదికి 36 లక్షల ఆదాయం వస్తుందన్నారు. అలాగే అక్కడి పూజారులకు త్వరలో క్వార్టర్స్ నిర్మిస్తామని, అందుకోసం త్వరలో 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు. క్వార్టర్స్ నిర్మించగా మిగిలిన స్థలంలో కూడా షాపులు నిర్మించి ఆదాయం పెంచుతామన్నారు. అలాగే రాజగోపుర నిర్మాణానికి కూడా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ పాల్గొన్నారు.

# ఒకటో తేదీకి ముందు రోజే పెన్షన్ల పండగ

- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పెన్షన్ సొమ్ము రెట్టింపు
- ప్రతి ఇంటికి ప్రగతి, సంక్షేమమే లక్ష్యం
- రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని
- వైసిపి పాలన ఐదేళ్లు చీకటిమయం
- పోలవరంతో రాష్ట్రం సస్యశ్యామలం
- జగన్ అహంకారంతో అభివృద్ధి వెనక్కి
- సీఎం చంద్రబాబు ముందు చూపుతో రాష్ట్ర పునర్నిర్మాణం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- రూ.3.86 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన
- మూడు గ్రామాలు 8 గంటలు పాటు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన
- కొడవలివారిపాలెం గ్రామంలో రూ 3.25 కోట్లతో అభివృద్ధి పనులు
- కేశవరప్పాడులో రూ.29 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన
- స్వర్ణ పాలెంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ
- 13 మందికి రూ.7.95 లక్షలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి
- రూ.5లక్షల ఎల్ఓసి అందజేత
- అడుగున ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం



**(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 31)**

రాష్ట్రంలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు స్పష్టం చేశారు.

శనివారం కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 8 గంటల పాటు విస్తృతంగా పర్యటించి రూ.3.86 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

**పెన్షన్లతో పేదల ఇళ్లలో పండగ వాతావరణం...**

ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పుడూ విస్మరించలేదని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. మొదటి తేదీకి ముందురోజే పెన్షన్లను అందజేయడం ద్వారా పేదల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొల్పిందని, గతంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము రెట్టింపు కావడం పేదలకు నిజమైన భరోసాగా మారిందన్నారు.

**వైసీపీ పాలన ఐదేళ్లు చీకటి అధ్యాయం...**

గత వైసీపీ పాలన ఐదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టిందని ఎమ్మెల్యే విమర్శించారు. జగన్ అహంకారపూరిత పాలనతో వ్యవస్థలు క్షీణించాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.

**చంద్రబాబు ముందుచూపే రాష్ట్రానికి దిశానిర్దేశం...**

సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి స్పష్టమైన దిశ చూపుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామాల వారీగా అభివృద్ధి పనులు...**

కొడవలివారిపాలెం గ్రామ అభివృద్ధికి కీలకంగా రూ.3.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూపాయలు 2.25 కోట్లతో ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 70 లక్షలతో మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. మరో రూ.30 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కేశవరప్పాడు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అలాగే మరో 12 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వర్ణపాలెం గ్రామంలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...**

ఈ సందర్భంగా 13 మంది లబ్ధిదారులకు రూ.7.95 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇంకొల్లుకు చెందిన కరణం హరిబాబు రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

**ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే ఏలూరి...**

పర్యటనంతా ఎమ్మెల్యే ఏలూరి ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ప్రగతి, ప్రతి కుటుంబానికి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, సీడ్ కార్పొరేషన్ అథారిటీ డైరెక్టర్ మాలంపాటి సత్య నారాయణ, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇంఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ శ్రీహరి, నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, నాయకులు సురేంద్రబాబు, పూర్ణయ్య, వాసు, దిలిప్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


# విద్య, వైద్యంతో పాటు వనం కూడా అవసరం

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 31)**


విద్య, వైద్యంతో పాటు వనం కూడా నేడు ప్రతి ఒక్కరికీ అవసరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా సహకారం అందించడం హర్షనీయమన్నారు. శనివారం కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో, స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ' మియావాకీ ' ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమ వంశీ, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, మున్సిపల్ కమిషనర్ అనూషలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగరవనాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 50 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంగణంలో మరిన్ని విద్యాసంస్థలు, నగర వనాలు రావలసిన అవసరం ఉందన్నారు. సామాజిక స్పృహతో, ముందు చూపుతో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ఇలాంటి నగర వనాలు కూడా ఎంతగానో దోహదపడతాయన్నారు. మన చుట్టూ పచ్చదనం ఉండే లక్ష్యంతో అందరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు వ్యక్తిగతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకూడదన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించే క్రమంలో ప్రభుత్వానికి స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తోడుగా నిలవాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడంపైనా బాల్యదశ నుంచే ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. నేడు నాటే ఈ మొక్కలు 30 ఏళ్లలో మహా వనంగా మారి భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి సాధనలో ఇలాంటి నగరవనాలు ఎంతో కీలకం అన్నారు. దివి శివరాం మాట్లాడుతూ అభివృద్ధితో పాటు ఇలాంటి నగర వనాల ద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్కందపురి సేవా సమతి చైర్మన్ పువ్వాడ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


**మియావాకీ అంటే ఏమిటి..?**

మియావాకీ అనేది జపాన్ కు చెందిన పర్యావరణవేత్త పేరు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల ఎక్కువ చెట్లు పెంచేలా ప్రయోగం చేసి సఫలీకృతమయ్యారు. వివిధ దేశాలు సైతం ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయి. మన రాష్ట్రంలో ఇప్పటివరకు యోగివేమన, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల్లో మాత్రమే ఈ విధానాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కందుకూరులో చేపట్టారు. వివిధ రకాలైన సుమారు రెండు వేల మొక్కలను విద్యార్థులు నాటారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వీటిని పెంచుతామని పువ్వాడ మౌనిక తెలిపారు.

**పెన్షన్ల పంపిణీ**


దీనికి ముందుగా ఎస్టీ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుంచి టిట్కో ఇళ్ల వద్దకు, అదేవిధంగా ఏకలవ్య నగర్ లో రూ.86.50 లక్షల వ్యయంతో కల్వర్టులు, సిసి రోడ్ల నిర్మాణానికి కూడా వీరు శంకుస్థాపన చేశారు.





# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి

## దామచర్ల సత్య







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 31)**

మండలంలోని చెరువు కొమ్ము పాలెంలో శనివారం దామచర్ల సత్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ చేశారు. సత్య మాట్లాడుతూ అర్వహతలు కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్లలో గుంతలు ఏర్పడిన ఒక్క తట్ట మట్టి వేసిన పాపాన లేదని కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామాలలో రోడ్లు, సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. చెన్నుపాడు దగ్గరలో ఉన్న సంగమేశ్వర ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, కృష్ణారెడ్డి, వెంకట్రావు, కొండారెడ్డి, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, తాసిల్దార్ వి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో నెం. 66

**బొప్పరాజును మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)

అమరావతి జెఏసి అధ్యక్షుడు, ఎపిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు



బొప్పరాజు వెంకటేశ్వర్లు స్వగ్రామం తర్లుపాడు వెళుతున్న మార్గ మధ్యలో పొదిలిలో కొంతసేపు ఆగారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి బొప్పరాజును మార్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా ఉందన్నారు. బొప్పారాజును కలిసిన వారిలో వీఆర్వోల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కే జానయ్య, కే సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

# ఒంగోలులో వెలసిన తిరుపతి లడ్డు కల్తీ అయ్యిందని తెలియజేస్తున్న ప్లెక్సీలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

మహాపాపం.. నిజం , ఇది అసలు నెయ్యే కాదు అని వెలసిన ఫ్లెక్సీలు, నిత్యం రద్దీగా ఉండే ఒంగోలు చేర్చి సెంటర్ కూడలిలో శనివారం ఉదయం వెలిసింది, ఇది ఎవ్వరూ ఏర్పాటు చేశారనేది ఇంకా తెలియదు.. ఒక పక్క ఇలా రాష్ట్రమంతటా ఫ్లెక్సీలు వెలుస్తుంటే, మరోపక్క వైసీపీ నాయకులు దేవాలయాలలో తిరుపతి లడ్డు కల్తీ కాలేదని, అది అధికారపార్టీ కుట్ర అని ప్రత్యేక పూజలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇరుపార్టీ నాయకుల తీరుతో ప్రజలు ఏది నిజం? ఏది అబద్ధం అనే అయోమయంలో ఉన్నారు.

# 16 కేజీల గంజాయి స్వాధీనం

## ఇద్దరు వ్యక్తులు అరెస్టు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ఒరిస్సా నుండి ఎర్నాకులం వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు లో క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో 16 కేజీల గంజాయిని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అరెస్టు చేశామని ఈగల్ టీం ఇన్స్పెక్టర్ యు సుధాకర్ తెలిపారు. ఒంగోలు రైల్వేస్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఒరిస్సా వైపు నుండి వచ్చే రైళ్లను ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని అందులో భాగంగా ఒంగోలు నుండి కావలి వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయక అందులో బ్యాగుల్లో 16 కేజీలు గంజాయిని తమిళనాడుకు కేరళకు అక్రమంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించామని అన్నారు. డాగ్స్ కార్డు ద్వారా కనుగొనడం జరిగిందని అన్నారు. వీరు ఇరువురిని అదుపులోకి తీసుకొని 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈగల్ టీం తో పాటుగా రైల్వే పోలీస్, జి ఆర్ పి ముగ్గురు సంయుక్తంగా తనిఖీ చేసామని అన్నారు. గంజాయిని నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రతిరోజు తనిఖీలు చేస్తున్నామని అన్నారు. బయట ప్రాంతాల్లో కూడా ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టీమ్ స్పెషల్ పార్టీ పోలీసులకు గాని సమాచారం అందించి గంజాయి రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల కార్యక్రమంలో రైల్వే ఎస్సై శ్రీరామ్, చెంచయ్య, ఆర్పిఎఫ్ ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 31)

పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ జె ప్రభాకకరావు అన్నారు. చిన్నగంజాం గ్రామ పరిధిలోని ప్రభుదేవా కాలనీ నందు శనివారం తహశీల్దార్ ప్రభాకకరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమా నంగా అందరూ అనుభవిస్తారని అన్నారు. ఎంపిడిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపీడీఓ కే ధనలక్ష్మి, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఎఈ ఎలక్ట్రికల్, హోసింగ్ జోసఫ్, విఆర్ఓ కళ్యాణ్, ఆరోగ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్లకు ప్రభుత్వం రూ.32,150 కోట్లు ఖర్చు

## ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించిన ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లకు ప్రతినెలా 32150 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు వెల్లడించారు. ఒంగోలు నగరంలోని ధారావారితోటలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లు అందజేశారు. అదే సమయంలో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది తమకు ఇళ్లు లేవని చెప్పగా వాటి మంజూరు కి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచి ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పింఛను ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతినెల 1వ తేదీ పింఛన్లు ఇస్తున్నారని, ఆరోజు ఈ సెలవు ఉంటే ముందు రోజు పింఛన్లు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెం ఈశ్వరరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఉడా చైర్మెన్ షేక్ రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, నగర ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, 23వ డివిజన్ అధ్యక్షుడు గొల్లపూడి బాబూరావు, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, కాశి, పాలపర్తి లక్ష్మీనారాయణ, గడ్డం ఆదినారాయణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిశెట్టి రమాదేవి, మహిళా నాయకురాళ్లు రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, గంగవరపు పద్మావతి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ,బీరం అరుణారెడ్డి,నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## శ్రీనిధి ద్వారా మహిళలకు రూ.78 లక్షల చెక్కుల పంపిణీ

### కొడవలివారిపాలెం-స్వర్ణపాలెం-కేశవరపాడులో ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 31)



మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, కేశవరపాడు గ్రామాలకు చెందిన మహిళలకు శ్రీనిధి పథకం ద్వారా మంజూరైన రూ. 78 లక్షల విలువైన రుణ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు, కుటుంబ ఆర్థిక బలోపేతానికి శ్రీనిధి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. గ్రామీణ మహిళల కష్టాన్ని గుర్తించి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. గత వైసీపీ పాలనలో మహిళా సంఘాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలకు తిరిగి ప్రాధాన్యం దక్కుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో మహిళా సంక్షేమం, స్వయం ఉపాధికి కొత్త ఊపిరి పోస్తున్నారని ప్రశంసించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# చిన్నారిని దత్తత తీసుకున్న కుటుంబం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 31)

బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఒక చిన్నారిని, కారా నూతన మార్గదర్శకాల ప్రకారం ఢిల్లీకి చెందిన దత్తత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వారి చేతుల మీదుగా దత్తతగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా నుంచి ఒక చిన్నారికి నూతన కుటుంబాన్ని కల్పించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. పిల్లలు లేని దంపతులు మిషన్ వాత్సల్య పోర్టల్‌లో నమోదు చేసుకుంటే, ప్రభుత్వం చట్టబద్ధమైన విధానంలో దత్తత ద్వారా పిల్లలను అందిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి డి రాధా మాధవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషోత్తమరావు, బాలల సంరక్షణ అధికారి కృష్ణ, రోజిలిన్ శిశు గృహ మేనేజర్, దత్తత తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ అందుకున్న కలెక్టర్ రాజా బాబు, ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డిని

## అభినందించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు డోలా శ్యామలాదేవి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 31)

మార్కాపురం జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి ఈ నెల జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ చేతుల మీదుగా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న సందర్భంగా ఈ నేపథ్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ని, సబ్ కలెక్టర్‌ని కలిసి మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు, అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ సిల్వర్ మెడలిస్ట్(సౌత్ కొరియా) డోలా శ్యామలాదేవి, వసుంధర హిందీ ఘనంగా సన్మానించారు. ఈ విధంగా భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని కలెక్టర్, సబ్ కలెక్టర్ ను కొనియాడారు.



# పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం
# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి





**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 31)**

పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి తెలిపారు. శనివారం ఉదయం కొండపి నియోజకవర్గం, మర్రిపూడి మండలంలోని కూచిపూడి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక భద్రత పింఛన్లు కోసం అధిక మొత్తంలో నగదు ఖర్చుచేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని అన్నారు. వృద్ధులు,వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకి 6 వేలు ఇస్తున్నారు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకి 5 వేల నుండి 10 వేల రూపాయలకు పెంచటం జరిగిందన్నారు. కూచిపూడి సచివాలయ పరిధిలోమొత్తం 364 మంది పింఛన్ దారులకు గాను 16,02,500 రూపాయలు అందచేయడం జరిగిందన్నారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అబివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 62 లక్షల మందికి గాను ప్రతి నెలా సుమారు 2700 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపం అందిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లాలో 2 లక్షల 22 వేల మందికి గాను ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.అదేవిధంగా దీపం పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది అర్హత కలిగిన పిల్లలు ఉంటే అంతమంది తల్లుల ఖాతాలలో నగదు జమచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రోడ్లు పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మర్రిపూడి రోడ్డు కూడా గత టిడిపి ప్రభుత్వం లో మంజూరు చేస్తే దాన్ని నిలిపివేసిందనీ దాన్ని కూడా మరల పునఃనిర్మిస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందుకు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన మాటకి కట్టుబడి చెప్పిన ప్రతి హామీని నిరావేరుస్తున్నట్లు ఆయన అన్నారు.

**ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం**

కూచిపూడి గ్రామంలో పించన్లు పంపిణీ చేసే క్రమంలో కొంత మంది ఇళ్లు కావాలని కోరగా మంత్రి గారు వెంటనే స్పందిస్తూ ఎంత మంది ఉంటే అంత మంది చేత ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం లేకున్నా కూడా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు .

**పేదరికం చూసి చలించిపోయిన మంత్రి**

కూచిపూడి ముతరాసికాలనీలో గంజినబోయిన కోటమ్మ వృద్ధురాలు, తన కొడుకు వికలాంగుడు పూర్తిగా మంచానికే పరిమితం , ఇంటిని వారి కటిక పేదరికాన్ని చూసి పరిస్థితి చూసి చలించిన మంత్రి అక్కడ ఉన్న స్థానిక టీడీపీ నాయకుడు వై.వెంకట రెడ్డి గారిని సొంత నిధులతో వారికి ఇంటికి మరమ్మతులు, వెస్ట్రన్ టాయిలెట్ బాత్రూమ్ , నాప బండలు కూడా వేయించి వారం రోజుల్లో పూర్తి చేసి వారికి అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట తహసీల్దార్, ఎంపిడిఓ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతరం కూచిపూడి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకి అందిస్తున్న ఆహారం ,వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తేలుసుకున్నారు. పిల్లలకి పౌష్టికాహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం

### ద్వారా మెరుగైన సమాజం నిర్మాణం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

సమాజంలో నిరాదరణ గురైన బాలబాలికలను సైతం బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది పి వీర రాఘవులు అన్నారు ఈరోజు ఒంగోలు పట్టణంలోని బొమ్మరిల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణలో స్ట్రీట్ చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందించి అన్ని ప్రయోజనాలు ఉచిత న్యాయ సహాయం వీధి బాలలకు మరియు బాల కార్మికులకు అందించబడతాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు న్యాయవాది రాజేష్ మాట్లాడుతూ బాలల యొక్క హక్కులను గుర్తించి వారికి మెరుగైన సదుపాయాలను కల్పించాలని అన్నారు మరొక న్యాయవాది షేక్ సంధాని మాట్లాడుతూ చదువుకోవటం వల్ల మనిషిలో మానసిక ధైర్యం పెరుగుతుందని చదువుని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు షేక్ ఖాసిం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి రాంబాబు వ్యాఖ్యలు

### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 31)**

సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఉన్నాయి అని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి ఇంకా సిగ్గు లేకుండా బుకాయిస్తారా?.. అంటూ తీవ్రంగా మండిపడ్డారు. గొడవలు రాజేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగజేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ తో పాటుగా తన నాయకులు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఈ నేపద్యంలోన్న వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి అని.. లేకుంటే ప్రజలే తరిమి కొడతారని వ్యాఖ్యానించారు.

# జడ్పీ స్కూల్‌ను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి వరలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 31)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం మండల ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి వందరోజుల కార్యచరణ ప్రణాళికను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో




విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత కావాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సందేహాలను నివృత చేస్తూ అందరూ ఉత్తీర్ణత పొందే విధంగా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, టాయిలెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన వైసీపీ నాయకులు




**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 31)**

తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో స్పష్టం చేయడం జరిగింది. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నరని మండల పార్టీ అధ్యక్షులు పోల్‌రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు పోలిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పూజలు నిర్వహించి, శ్రీ వెంటేశ్వర స్వామి వారు కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసం రంగబాబు, కంచుపాటి వెంకటేశ్వర్లు, గుర్రం బాబురావు, బీసీ నాయకులు మురారి గాలేయ్య, గోపాల్‌రెడ్డి, మండల వైసీపీ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, మహిళా విభాగం సభ్యులు, సోషల్ మీడియా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పై అంబటి వ్యాఖ్యలు, భాషా పదజాలం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది

### చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 31)**

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి తయారీలో కూరుకుపోయిన వైసీపీ ప్రజల దృష్టి మళ్లించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీ అంటేనే బూతుల పార్టీ అని మరోసారి నిరూపించుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని దూషించిన అంబటి రాంబాబుని తక్షణమే అరెస్ట్ చేయాలి. వైసీపీ నేత అంబటి రాంబాబు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం, ఆయన వాడిన భాష మనుషులు వాడేది కాదు, ఆయన వ్యాఖ్యలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. బేషరతుగా అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని, అంబటి వ్యాఖ్యలు అందరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అంబటి లాంటి బూతుల నేతల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మిగతా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకుంటారని చీమకుర్తి పట్టణ తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, కందిమళ్ల గంగాధర్ రావు, సూరంపల్లి హనుమంతరావు, రామినేని యోగయ్య, గొల్లపూడి కోటు, మూలే పాపిరెడ్డి, ఎస్‌కె జాని, అవనిగడ్డ శేషారావు, తదితరులు పాల్గొన్నారు

---

# డాక్టర్ శ్రీహరిరెడ్డి సేవలు ప్రశంసనీయం

### ఎమ్ఆర్‌సిఎం పురస్కారం గర్వకారణం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**




తూము శ్రీహరి రెడ్డి చిన్నతనము నుండి పేద వ్యాధిగ్రస్థులు సేవ చేయాలని గవర్నమెంట్ స్కూల్‌లో తెలుగు మీడియంలో పట్టుదల గా చదివి 1992 లో ఎంసెట్‌లో ఉమ్మడి రాష్ట్రంలో 20వ ర్యాంకు సంపాదించి, ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో యంబిబిఎస్ అభ్యసించి, పై చదువుల కొరకు అమెరికా, జమైకా లాంటి దేశాలలో అనుభవం సంపాదించి, అత్యవసర సేవలలో యండి పాండుచేరిలో అభ్యసించారు. అత్యవసర సేవలు మన ప్రకాశం జిల్లాలో మెరుగు పరుచుటకొరకు తన సొంత జిల్లాకు వచ్చి వివిధ పిజి కోర్సెస్ స్టార్ట్ చేసి, ఎంతో మందికి అత్యవసర సేవా విభాగంలో శిక్షణ ఇచ్చారు. కోవిడ్ సమయంలో విశిష్ట సేవలు అందించారు. కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు కు గొప్ప గౌరవం, విశేష గుర్తింపు పొందిన ఘనత, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీహరి రెడ్డి, రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, లండన్ నుండి ఎంఆర్‌సిఈఎం పూర్తి చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రకాశం జిల్లాలో తొలిసారిగా ఈ గౌరవ పురస్కారాన్ని సాధించిన వ్యక్తిగా డాక్టర్ శ్రీహరి రెడ్డి ని కిమ్స్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ హృదయపూర్వకంగా అభినదిస్తుందన్నారు. ఈ అవార్డు 2026 జూలై నెలలో లండన్‌లోని రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ నుండి స్వికరించున్నునారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్‌లో మెడికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ శ్రీహరి రెడ్డి ని కిమ్స్ మానేజ్మెంట్ అభినందిస్తున్నారు.

## ప్రజలకు చేరువుగా " పేదల సేవలో"

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### టిఎన్‌టిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం, స్థానిక 35డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరిగింది. ప్రతినెలా ఒకటో తేదీని పెన్షన్ 4000 రూపాయలు ఒకరోజు ముందుగా పెన్షన్ ఇవ్వడంతో పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు. నారా చంద్రబాబు నాయుడుకి ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని పెన్షన్ లబ్ధిదారులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్ ఏ టి రాజేష్, నాగేశ్వర్ నాయక్ మరియు సచివాలయం సిబ్బంది సింగమనేని భాగ్యలక్ష్మి, చెన్నూపాటి సునీల్ పాల్గొన్నారు.

## శతవసంతాల విద్యావనంలో గ్రూప్1 విజేతకు సన్మానం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 31)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్కాపురం నందు తెలుగు భాష ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఒద్దుల వెంకట వీరారెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ విజయమ్మ కుమారుడైన ఒద్దుల సుజిత్‌రెడ్డి గ్రూప్ వన్ అధికారిగా ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా ఎంపికైన ఒద్దుల సుజిత్‌రెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారికి ఎస్‌టియు ఘనంగా సన్మానం




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జనవరి 31)**

77 రిపబ్లిక్ డే సందర్భంగా నూతన మార్కాపురం జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డు పొందిన ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న ఎంఈఓకి అవార్డు రావడం మన మండలానికి గర్వకారణమన్నారు. మంచి సేవా దృక్పథంతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి సహాయం చేయడం మంచి శుభ పరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె శామ్యూల్, ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్, జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్, జిల్లా కౌన్సిలర్ మురళి, గోపాల్, ఆత్మానంద ప్రభాకర్, రామ్మోహన్‌రావు, జీవీ నరసయ్య, శ్రీనివాసులు, కలాం, ఆంజనేయులు, జి వెంకటేశ్వర్లు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ ఫిబ్రవరి నెల 4వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీన ఉదయం 8 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఒంగోలుకు చేరుకొని ఉదయం 11 గంటలకు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ అంచనాల పై సమీక్షిస్తారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సదరు ప్రకటనలో తెలిపారు.

# కందుకూరులో పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 31)**

శనివారం కందుకూరు నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేసారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ రాజాబాబు రూ.86 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం కందుకూరు పట్టణంలో పండుగలా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని కోవూరు రోడ్డులో 4, 32వ వార్డులోని విజయనగర్ కాలనీ, 4వ వార్డులోని బొగ్గుల సంఘం ఎస్టీ కాలనీలో పింఛన్లు ఇళ్ళకు వెళ్లి అందించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర, ప్రకాశం కలెక్టర్ రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమవంశి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్లు అందజేసి ఆప్యాయంగా పలకరించారు. ప్రతినెలా ఒకటో తేదీ పింఛన్ వస్తుందా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా, అంటూ అవ్వాతాతలను యోగక్షేమాలు విచారించారు. ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వారు బదులిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ పెద్ద కొడుకులా బాగోగులు చూసుకోవటం సంతోషంగా ఉందన్నారు. పెంచి ఇస్తున్న పింఛన్ డబ్బులతో ఇబ్బంది లేకుండా జీవనం గడుపుతున్నామని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలు అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వారితో అన్నారు. వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా జీవించాలన్న మంచి ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తాన్ని పెంచి ఇస్తున్నట్లు చెప్పారు. తమ మంచి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అంతకుముందు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇతర నాయకులు అధికారులకు స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముందు



మంత్రి సహా పలువురు నేతలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకోగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారికి పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు.

**సీసీ రోడ్డుకు శంకుస్థాపన**

అనంతరం టిడ్కో కాలనీ సమీపంలో రూ.86.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ఇతర నాయకులకు స్థానిక మున్సిపల్ కమిషనర్ అనూష ఆధ్వర్యంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, 32 వ వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, 4వ అధ్యక్షుడు చల్లా మహేంద్ర పార్టీ నాయకులు నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరు శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు పోకూరి రాంబాబు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ సలాం, ముప్పవరపు వేణు, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మీరాజ్యం పలువురు టిడిపి ఆర్యవైశ్య నాయకులు గడ్డం మాలకొండయ్య, 1వ వార్డు అధ్యక్షుడు పొడపాటి మాధవ, అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 31)**

గోపవరం మండలం వల్లెరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మాఘమాసం ఆరంభంతో రెండవ శనివారం సందర్భంగా శని త్రయోదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక హోమాలు, తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి అమ్మవారితో కలిసి భక్తులకు నిజ రూప దర్శనంలో దర్శనమిచ్చారు. శని త్రయోదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం వల్ల ఏలినాటి శని, నవగ్రహ దోషాలు, పితృదోషాలు, వాస్తు దోషాలు తొలగి ఋణ బాధలు తీరడంతో పాటు ధన ఆకర్షణ శక్తి పెరుగుతుందని ఆలయ పూజారులు తెలిపారు. నవగ్రహాలు అన్నీ లక్ష్మీ నరసింహస్వామి ఆధీనంలో ఉంటాయని భావించి తైలాభిషేకం నిర్వహించినట్లు వారు వివరించారు. దర్శనానికి వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామివారి దర్శనం కనుల పండుగగా ఉందని భక్తులకు స్వామివారి తైలం, దీప ఒత్తులు, తాంబూలం ప్రసాదంగా అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కండే తులసీదాస్, సతీమణి నిర్మలాదేవిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారామ్ వర్మ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వీరేపల్లిలో విద్యా, సాంస్కృతిక ఉత్సవంగా ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవం 2025-26

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 31)**



ఏపీ మోడల్ స్కూల్, వీరేపల్లి నందు 2025--26 విద్యా సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు 31 జనవరి 2026న ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు వివిధ విద్యాసంస్థల హెడ్‌మాస్టర్లు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అతిథులుగా హాజరయ్యారు. వారిని పాఠశాల విద్య



కమిటీ చైర్మన్ టి ప్రభాకరరావు సాదరంగా ఆహ్వానం పలికారు. వేడుకలకు అతిథులుగా శ్రీ శ్రీనివాస్ (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, కరేడు), సలీం(హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, పెదపట్టపులెం), జనార్ధన్‌రావు (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, చాకిచర్ల), లక్ష్మోజి (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, రామాయపట్నం), సుబ్బారావు (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, భీమవరం), బ్రహ్మయ్య (హెడ్‌మాస్టర్, ఎంపిపిఎస్, వీరేపల్లి), ఆదినారాయణ (డిపో మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ, కావలి) రామకృష్ణ (సూపరింటెండెంట్--ట్రాఫిక్, ఏపీఎస్ఆర్టీసీ, కావలి డిపోకు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యతో పాటు సంస్కృతి, క్రమశిక్షణ, సృజనాత్మకత విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమని అతిథులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

## చీమల మర్రి ఎస్సీ కాలనీ గ్రామసభ ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 31)**

చీమకుర్తి మండలం చీమలమర్రి ఎస్సీ కాలనీ నందు మండల తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులు గురించి వివరించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలు అందరం చట్టం ముందు సమానులని రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 తెలియచేస్తుందని గ్రామాలలో ఎవరైనా కులవివక్ష చూపినా, అంటరానితనాన్ని ప్రోత్సహించిన సివిల్ రైట్స్ యాక్ట్,1955 లోని ఆర్టికల్ 17 ప్రకారం అది చట్టరీత్యా నేరం మరియు శిక్షార్హం అవుతుందని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని వెంటనే పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు స్మశానం కొరకు స్థలం, నూతన పెన్షన్లు, ఇంటి నివేసన పట్టాలు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, మండల పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసరావు, గ్రామ రెవిన్యూ అధికారి వెంకటరెడ్డి, పంచాయతి సెక్రటరీ పద్మజ గ్రామ నాయకులు అత్యాల ఏసోబు, చీమలమర్రి రాజా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 31)**

ప్రతి నెల నిర్వహించబడుతున్న సాధరణ తనిఖీలలో భాగంగా, స్థానిక మార్కెట్ యార్డ్ అవరణలోని ఈవీఎంల గోడౌన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల నిర్వహణ, భద్రత మరియు సామర్థ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కలెక్టర్ తో డిఆర్వో గంగధర్ గౌడ్, ఆర్డివో గ్లోరియ, తహసిల్దార్ సలీమా ఉన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సంవత్సరంనాటి పోక్సో కేసులో పోకిరిలను అరెస్టు చేయించాలి

## కౌంటర్ కేసు రద్దు చేయించాలి
## జిల్లా ఎస్పీని కోరిన దళిత నేత నీలం నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)
సంవత్సరం క్రితం నమోదైన పోక్సో మరి ఎస్సీ ఎస్టీ కేసులో పోకిరి నిందితులను అరెస్టు చేయించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును జిల్లా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు కోరారు. శనివారం సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలోని ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన క్రైమ్ నెంబర్ 56/25 పోక్సో మరి ఎస్సీ ఎస్టీ కేసులో సంవత్సరం అయినా పోకిరి ముద్దాయిలను ఒంగోలు డిఎస్పీ అరెస్టు చేయలేదన్నారు. ఒంగోలు కేశవరాజు గుంటలో నివసించే ఎస్సీ కులానికి చెందిన 11 సంవత్సరాల మైనర్ విద్యార్థినిని కొంతమంది బీసీ, ఎస్సీ పోకిరీలు లైంగికంగా వేధించారు. ఈ ఘటన 24 వ సంవత్సరం క్రిస్మస్ నుండి తండ్రి మరణించిన దళిత విద్యార్థినిని కుట్ర పూర్వకంగా తాము తెలుగుదేశం వారివని పేట్రేగిపోయారు. ఆ బాలిక తన తల్లి మేళం మంగ పెద్దమ్మ మేళం రమణమ్మలకు అన్న శాంతివర్ధన్‌కు ఈ విషయాన్ని చెప్పింది. అమ్మాయి చున్నీ పట్టుకొని తీశారని, లాగేరని రాళ్లు వేస్తూ బుగ్గలు లాగి కబాడీ ఆటకు వస్తావా, అమ్మానాన్న ఆట ఆడుకుందాం అంటూ ఐదుగురు కుర్రోళ్ళు అసభ్యంగా ప్రవర్తించారు. ఆ ఏరియా తెలుగుదేశం నాయకురాలు అయిన మల్లేశ్వరి తన వెనుక ఒంగోలు ఎమ్మెల్యే ఉన్నాడని రెచ్చిపోయారు. ఆ ఏరియాలోని పోకిరిలను తీసుకువచ్చి దళిత బాలిక తల్లి, అన్న, బంధువుల పై దాడి చేశారు. ఈ ఘటన జనవరి 31 202న జరిగింది. అప్పటి తాలూకా సిఐ అజయ్ కుమార్‌కి ఫిర్యాదు చేస్తే సంఘటనా స్థలానికి వచ్చి స్వయంగా విచారించి కేసు కడతామని కేసు కూడా కట్టలేదన్నారు. రెండు రోజుల తర్వాత మీరు కేసు కావాలంటే వాళ్లు కూడా కౌంటర్ కేసు పెడతామని అంటున్నారని బెదిరించారన్నారు. అంతట జనవరి 3వ తేదీన ఒంగోలు టూ టౌన్ ఇన్స్‌పెక్షన్‌కు వచ్చిన గుంటూరు ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠిని కలిసి ఫిర్యాదు చేయగా బాలికను స్వయంగా విచారించిన ఐజి ఎందుకు కేసు కట్టలేదని ఆగ్రహించి వెంటనే కేసు కట్టాలని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావుకు ఆదేశించారు. అయితే దళిత బాలిక సోదరుడు మేళం శాంతి వర్ధన్ ఫిర్యాదు పై ఆధారంగా 56/25 పోక్సో, ఎస్సీ, ఎస్టీ కౌంటర్ కేసుగా ఒంగోలు ఎమ్మెల్యే ఆదేశాలతో క్రైమ్ నెంబర్57/25 కేసుగా దళిత బాలిక తల్లి ఫిర్యాదు దారుడైన సోదరుడు శాంతివర్ధన్, ఈ కేసును గుంటూరు ఐజికి ఫిర్యాదు చేసినందుకు గాను దళిత నాయకులు నీలం నాగేంద్ర, కాకుమాను రవిలపై తప్పుడు కేసు బనాయించారు. ఈ కేసును తీసేయాలని పోలీస్ గ్రీవెన్స్ సెల్లో ఫిబ్రవరి 2వ తేదీన మీకోసం నెంబర్ 68 ద్వారా అప్పటి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అలాగే గుంటూరు ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటికి ఫిర్యాదు చేయగా మార్చి 22వ తేదీన విచారణ జరిపి రిపోర్టు ఇవ్వమని తగు చర్యకై ప్రకాశం జిల్లా ఎస్పీకి ఆదేశించారు. తర్వాత ఈ కేసు విచారణ అధికారి అయిన ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఈ కేసులో సాక్షులు అందరిని విచారిం చారు. బాధిత దళిత బాలికను కోర్టులో కూడా 164 స్టేట్మెంటు చెప్పి పది నెలలు అయింది. చట్టప్రకారం పోస్కో కేసులో రెండు నెలల్లో కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయాలి. కానీ 12 నెలలైనా ఈ దళిత బాలిక ఫోక్సో కేసులో ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు 41 నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. నెలవారి నేర సమీక్ష జరిపే ప్రకాశం జిల్లా ఎస్పీ ఈ దళిత బాలిక ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు గురించి పట్టించుకోకపోవడం ప్రభుత్వ పెద్దల మెప్పు కోసమే అని అన్నట్టుందన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి ఈ దళిత బాలిక ఫోక్సో కేసులో పోకిరిలను అరెస్టు చేయించాలన్నారు. అలాగే న్యాయం కొరకు బాధితులకు అండగా నిలబడి గుంటూరు ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠికి ఫిర్యాదు చేసినందుకు గాను అప్పటి తాలూకా సిఐ పెట్టిన తప్పుడు కౌంటర్ కేసు క్రైమ్ నెంబర్57/25 ను రద్దు పరచవలసినదిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి రమణ, కంకణాల గోపి, మేడికొండ మురళి, రాంబాబులతో పాటు బాలిక తల్లి బంధువులు ఉన్నారు.




## మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 31)
వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు ఆంబోతు రాంబాబు దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి, దహనం చేసి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే చెప్పులతో రోడ్డు పై ఊరేగించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబటి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున, చెన్న వీరయ్య, షేక్ వలి, ఆనంద్, గోళ్ళ సుబ్బారావు, బొందిలి కిషోర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, రామకృష్ణ, సుబ్బయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 31)
యువ నేత ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆశా కిరణం నారా లోకేష్‌ని కాకినాడలో ప్రకాశం జిల్లా ఎంపిటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన ఆదేశించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు.

## కార్మిక చట్టాలు రద్దు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం
### యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రవి కుమార్




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 31)
కేంద్ర ప్రభుత్వం 29వ కార్మిక చట్టము రద్దు చేసి 4 కోడ్ లుగా రూపొందించడం వలన కార్మికులే కాదు ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్యత్ తీవ్రంగా నష్ట పోతున్నారని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రవికుమార్ విలేకరుల సమావేశములో మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న జరగబోయే సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ మద్దత్తు తెలియజేస్తుందన్నారు. 1947 తరువాత పోరాడి సాధించుకున్న 1948 కనీస వేతనాల చట్టం, 1966లో సాధించుకున్న బోనస్ చెల్లింపు చట్టం, 1961లో సాధించుకున్న సమాన పనికి సమాన వేతన చట్టం. కేంద్రం రద్దు చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగులకు ఎలా మేలు జరుగుతుందన్నారు. కొనక అంటే వాయిదా పడిన వేతనం అని జస్టిస్ క్రిష్ణయ్య తన తీర్పులొ చెప్పిన తరువాత బోనస్ ఇస్తున్నారు. ఉద్యోగికి, యజమానికి వివాదం వస్తే సివిల్ కోర్టులో అప్పీలు కు వెళ్ళ దానికి లేదు. అదే విధంగా ఉద్యోగులకు ఇఎస్ఐ 1948 చట్టం రద్దు చేస్తున్నారు. 1952లో సాధించుకున్న, ఇపిఎఫ్ రద్దు చేస్తున్నారు. 1961 లో మహిళా ఉద్యోగినులు ప్రసూతి ప్రయోజన చట్టం రద్దు చేస్తున్నారు. 1972 నాటి గ్రాట్యుటి చెల్లింపు చట్టం రద్దు చేస్తున్నారు. కేంద్రం 2004 తరువాత ఉద్యోగంలో చేరిన వారికి సిపియస్ పెన్షన్ పథకం ప్రవేశపెట్టిన తరువాత నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం కోసం గత 20 సం౹౹లుగా పోరాటము చేస్తున్నా పాలకులు వెనక్కి తగ్గడం లేదు. కార్మిక చట్టాలు రద్దును వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు చేపట్టిన 12 వ తేది సమ్మెకు యుటిఎఫ్ మద్దత్తు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాన్సిలర్ పి రవీణ్, అధ్యక్షులు ఆర్ ఏసా నాయక్, ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్‌రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి యం వెంకటేశ్వరరెడ్డి, యం శ్యామరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన రితేష్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 31)
మండలంలోని బేతాయపల్లి పంచాయతీ చిన్న పోలుపల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితేష్‌రెడ్డి పాల్గొని పెన్షన్లు అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పట్టే వారు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే సచివాలయం ద్వారా అందుతున్న సేవలను తెలుసుకోవడం జరిగింది. ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండయ్య, రామ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి, లగ్గా రమణయ్య, ఎరుకలరెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ నారాయణ, మల్లికార్జున్, పెంచలయ్య, నరసింహ, రఘురాం రెడ్డి, జయరాం, ఓవయ్య, శ్రీను, నాగయ్య, బాల రంగయ్య, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి బిజివేముల మహేందర్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణలో యువతదే ప్రధాన పాత్ర శ్రీనివాసరెడ్డి




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 31)
డ్రగ్స్ నివారణలో యువత ప్రధాన పాత్ర పోషించాలని, గ్రామ, జిల్లా, రాష్ట్రం, దేశం యొక్క అభ్యున్నతికి యువశక్తి ప్రధానమని ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నగంజాం జేడ్పి హైస్కూలు అవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ పర్యవేక్షణలో డ్రగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇ సందర్భంగా డాక్టర్ సాయి శ్రీ చరణ్ మాట్లాడుతూ డ్రగ్స్ ను ఈరోజుల్లో అనేక విధాలుగా దుర్వినియోగం చేస్తున్నారని, మత్తుకు అలవాటుపడి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తును ఖచ్చితంగా దేశం నుండి బయటకు పంపిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సాయి శ్రీ చరణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 25వ డివిజన్‌లో పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)
ఒంగోలు ఎమ్మెల్యే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు 25వ డివిజన్లో పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పులివర్తి అజయ్ కుమార్ మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి పబ్బిశెట్టి భాస్కర్, 145 బూత్ ఇన్చార్జి, ఒంగోలు నగర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శిఖాకొల్లి సత్యనారాయణ, సచివాలయం అడ్మిన్ అంజలి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇనుమెళ్లలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 31)
పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పశు సంపద అభివృద్ధి ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని జీవీ ప్రారంభించారు. పశువులకు అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు, పశువైద్య శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. పాడి రైతులకు పశువుల వ్యాధి నిరోధకత కోసం అవసరమైన మందులను, విటమిన్ టానిక్కులను స్వయంగా అందజేశారు. పశువైద్య సేవలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పశువైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ షాక్
## టీడీపీలో చేరిన 100 ముదిరాజ్ కుటుంబాలు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 31)
వినుకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బొల్లాపల్లి మండలం, వెల్లటూరు గ్రామానికి చెందిన సుమారు 100 ముదిరాజ్ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయా కుటుంబాల సభ్యులు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా జీవీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**

**వాహనం నడుపుతున్న సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి**

**మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపరాదు**

**మొబైల్ ఫోన్ ఉపయోగించకుండ సురక్షితంగా వాహనం నడపాలి**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పాదచారులు, వృద్దులకు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ప్రజలలో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు ఖచ్చితంగా నివారించవచ్చని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా వివిధ కాలేజీ విద్యార్థులతో కలిసి జిల్లా పోలీసులు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ గారు రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేయించి అక్కడ నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి రోజు జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా రోడ్డు యాక్సిడెంట్ వలన చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎంతో మంది కుటుంబాలలో కుటుంబ పెద్దలు, పిల్లలు మరణించటం చాలా బాధించతగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పట్ల అవగాహన పెంచుకొవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రాఫిక్ పట్ల ఎప్పుడూ ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉంటారో.. అప్పుడే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చారు. తల్లిదండ్రులు మీ పై ప్రేమతో వాహనాలు కొనిస్తారని, వాహనం నడుపుతున్న సమయంలో హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపితే ఏదైన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలతో భయటపడవచ్చున్నారు. యువకులు ఉత్సాహం తో రోడ్డు పై వాహనాలు వేగంగా నడిపి యాక్సిడెంట్ కు గురవుతున్నారని ఎస్పీ గారు ఒక్కింత అవేదన వ్యక్తం చేశారు. కన్నబిడ్డలు రోడ్డు ప్రమాదాలలో మృతిచెందారని ఆ కుటుంబ సభ్యులకు తెలిస్తే... ఆ కన్న పేగు పడెభాద ఎవరు తీర్చలేరన్న సంగతి ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకొవాలన్నారు. ఇక్కడ కువచ్చిన ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలపై మీ సహచర స్నేహితులకు చెప్పి రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మనతోపాటు మన వల్లన ఎవరికి ప్రమాదం జరగకుండా చూడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు డ్రైవ్ చేస్తున్న సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని మీతోపాటు మరో పది మంది చెప్పాలని యువకులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉంటే గత మూడు నెలల నుండి ప్రకాశం, మార్కాపురం జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు చెపట్టాము. గ్రామ రోడ్డుల నుండి రాష్ట్ర, జాతీయ రోడ్డు పైకి వస్తున్న సమయంలో అ ప్రదేశం లో స్పీడ్ బ్రేకర్స్ తోపాటు మీర్రర్స్ ను ఏర్పాటు చేసారు. రోడ్డు ప్రమాదాల నివారణకు భాద్యతతో కూడిన పోరాటం లాగా చేస్తే... రోడ్డు ప్రమాదాలు శాతం తగ్గించవచ్చున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు సేఫ్టీ వారియర్స్ కూడా ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఆర్ ఐ రమణారెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.










## మహిళల్లో నూతన చట్టాలపై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 31)**

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మండలంలోని వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయంలో డ్వాక్రా గ్రూప్ లీడర్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లతో శనివారం కంభం ఎస్ఐ శివ కృష్ణారెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కొత్త క్రిమినల్ చట్టాలు సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మహిళలపై జరుగుతున్న నేరాలు శక్తి టీమ్స్ విధులు, శక్తి మొబైల్ యాప్ ఉపయోగం ఈ-గవర్నెన్స్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే విధానం సైబర్ నేరాల కోసం 1930 హెల్ప్‌లైన్, అత్యవసర పరిస్థితుల కోసం 112 ఎమర్జెన్సీ సేవను సక్రమంగా వినియోగించే విధానం విషయాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో మహిళలు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సమాచారాన్ని తమ తమ స్వయం సహాయక సంఘాల సభ్యులకు, గ్రామ స్థాయిలోని ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని ఎస్ఐ శివ కృష్ణారెడ్డి సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ప్రజా సేవల వినియోగంపై కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.

# అంబటి రాంబాబు, జగన్ చంద్రబాబుకి క్షమాపణ చెప్పాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత రాజకీయ నాయకుడిగా వ్యవహరించాల్సిన వ్యక్తి స్థాయి లేని వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారిందో స్పష్టంగా చూపుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమేనని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం రాజకీయంగా అంగీకరించదగినవి కావని జనార్ధన్ స్పష్టం చేశారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు ముందు ఆయనే కాకుండా, వాటిని అడ్డుకోలేని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అయన డిమాండ్ చేశారు. వైకాపా ఎదుర్కొన్న ఘోర పరాజయానికి ప్రజలను నిందించడం పూర్తిగా హాస్యాస్పదమని, ఆ పార్టీ పతనానికి పూర్తి బాధ్యత వైకాపా నాయకులదేనని అయన స్పష్టం చేశారు. వైకాపా ఓటమి ప్రతిపక్షాల కుట్ర వల్ల కాదని, అది పూర్తిగా వారి అహంకారం, అదుపు లేని మాటలు, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితమని వ్యాఖ్యానించారు. ప్రజలను,వ్యవస్థలను, రాజ్యాంగబద్ధ సంస్థలను, వ్యక్తులను దూషిస్తూ మాట్లాడటమే రాజకీయ బలం అన్న భ్రమ వైకాపా నేతల్లో బలంగా చోటు చేసుకుందని, అదే వారి రాజకీయ పతనానికి మూలకారణమైందన్నారు. వైకాపాకు శత్రువు బయట ఎక్కడో లేదని, అద్దంలో చూసుకుంటేనే వారి అసలు శత్రువు కనిపిస్తాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైకాపా ఓటమి ఎన్నికల రోజున ప్రారంభం కాలేదని, 5 సంవత్సరాల వారి నాయకుల మాటల్లో, ప్రవర్తనలోనే మొదలైందని అయన అన్నారు. అహంకారం, అసహనం , దూషణలు , ప్రజా వ్యతిరేకత , పార్టీ పతనం ఇదే వైకాపా రాజకీయ ప్రయాణమని జనార్ధన్ వివరించారు.

## పేదల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా' స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 31)**

అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈపూరు మండలం, ఇనుమెళ్ల గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్ళిన జీవీ, వారికి పెన్షన్‌ను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందుకున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , చీఫ్ విప్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగాల్సిన పీజీఆర్ఎస్ రద్దు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ఈ నెల 2వ తేదీన ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పోలీసు వారి కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా ప్రజలు గమనించి జిల్లా కేంద్రానికి రావద్దని సూచించారు.



# పేదలకు అండగా ప్రభుత్వం

# శ్రీనిధి ద్వారా రూ. 15.41 కోట్ల మెగా చెక్కు పంపిణీ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 31)

ప్రతి నెల ఒకటిన పేదలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం కర్లపాలెం మండలం, నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయము 2 నందు ప్రారంభించి అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటిన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేదలు వయసు నిండిన వారు సమాజంలో అందరిలాగా జీవించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తుందని తెలిపారు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ ను నగదుగా లబ్ధిదారులకు అందజేశారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారురాలైన లేళ్ల యాన దమ్మ, ఐ శంకర, సి వెంకయమ్మ లకు కలెక్టర్ నేరుగా వారి ఇండ్ల వద్దకు వెళ్లి వితంతు పింఛన్, వృద్ధాప్య పింఛన్ అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్ము ను ఎలా వినియోగించుకుంటున్నారనివారిని అడిగి తెలుసుకున్నారు. వెంకయమ్మ గుండె జబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవాలని, చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. శంకర తనకు సొంత ఇల్లు లేదని చెప్పడంతో ఇంటి స్థలం కేటాయించి, పి యం ఏఐవైఎఫ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అంతకుముందు గ్రామం నందు నిర్వహించిన గ్రామసభ లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పిల్లలను బడికి పంపించి చదివించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఈ గ్రామం నందు హెల్త్ క్లినిక్ నిర్మాణం దశలో ఉందని దాన్ని పూర్తి చేయాలని, గ్రామంలో ఉన్న గిరిజనులకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలోని విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని వాటిని మార్చి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంటనే స్పందించి మీరు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అధికారులు పరిశీలించి ఈ గ్రామ సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ గ్రామ స్తులకు సూచించారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామస్థాయిలో చేపడుతున్న గోకుల్ షెడ్, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి గ్రామంలోనూ ఇంకుడు గుంతలు ప్రతి కుటుంబం తవ్వుకునేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1730 సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ. 15.41 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డిఓ పి గ్లోరియా, డిఆర్ డిఏ పి డి సింగయ్య, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డియం శ్రీలక్ష్మి, తహసిల్దార్, ఎంపిడిఓ, డిఆర్డీఏ, డ్వామా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.











## మండల వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్‌ను పరామర్శించిన మండల వైసీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 31)

త్రిపురాంతకం మండలం వైసీపీ సోషల్ మీడియాలో పని చేసిన బాలు యామర్తి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకుని మండల వైసీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి శనివారం ఎందురివారిపాలెం గ్రామంలో వారి ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించి, మేము ఉన్నాం ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నసముద్రం సర్పంచ్ కంచుపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు భవనం కాశిరెడ్డి, మాజీ డీలర్ ఎస్సీ నాయకులు పాడిబండ్ల సుబ్రమణ్యం, మాజీ డీలర్ హరినాథ్ పరామర్శించి ధైర్యం చెప్పారు.

## తిరుపతి లడ్డు కల్తీ నిజమని నిర్ధారించిన సిట్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

### గుళ్లోకి వెళ్లి వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణం

### జగన్ రాష్ట్ర ప్రజలకి, తిరుపతి వెంకన్నకి క్షమాపణ చెప్పాలి

### లడ్డుపై వైసిపి దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన చీఫ్ విప్ జీవి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 31)

తిరుమల తిరుపతి లడ్డులో నెయ్యి కల్తీ నిజమని సిట్ నిగ్గు తేల్చి నివేదిక ఇస్తే సమాధానం చెప్పలేని వైసిపి నాయకులు గుళ్ళల్లోకి వెళ్లి తప్పుడు ప్రచారం చేయటం దారుణమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీ వీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 27వ వార్డు జగ్గా చెట్టు సెంటర్ వద్ద శనివారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇస్తే కోర్టు క్లీన్ చిట్టు ఇచ్చిందని వైసిపి తప్పుడు ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. పాలు లేకుండా కెమికల్స్ తో కల్తీ నెయ్యిని వాడి నాడు వైసీపీ కల్తీ గాళ్లు కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. వై.వి సుబ్బారెడ్డి అకౌంట్లోకి కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి జే బ్రాండ్లతో వందల కోట్లు దోచుకోవటం, ప్రజాధనాన్ని లూటీ చేయటమే కాకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కూడా కల్తీ నెయ్యితో కోట్లు దోచుకున్న దుర్మార్గులని అన్నారు. శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీకి పాల్పడి 2510 కోట్లు దోపిడీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కి దేశభక్తి, దైవభక్తి లేనే లేదని విమర్శించారు. జగన్ స్వార్థానికి నాసిరకం మద్యం, గంజాయితో వేలాదిమంది అమాయకులు మృతి చెందటం, లక్షలాది మంది ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరిగిందని, నాడు జగన్ పాలన అవినీతి అంతిమ లక్ష్యంగా జరిగిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని మరచి జగన్ లూటీ చేశారని అన్నారు. దేశంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా భక్తుల ఇలవేల్పు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ కి పాల్పడిన వైసిపి కల్తీ గాళు రాష్ట్ర ప్రజలకు, తిరుపతి వెంకన్నకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆదివారం వస్తే ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ముంగటికి వచ్చి పంపిణీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 31)

యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పుల్లలచెరువు మండలం కేంద్రం పరిధిలోని గంగవరం గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పేదలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమానికే కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు, ఏపీఓ పి మోషే పాల్గొని ప్రభుత్వ పథకాల అమలుపై వివరించారు. అలాగే పుల్లలచెరువు మండల టీడీపీ సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, ఉపాధ్యాయ క్షులు కాయకోకుల ఇదేమ్మా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు సిద్ధెణపాలెం సుబ్బారావు, ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు కొలుకులూరి కుమార్, గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వెనిగండ్ల ఏడుకొండలు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య, కూటమి నాయకులు కాయకోకుల వీరాంజి, బడిపాటి టైటాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలపై ఖండన




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 31)**

తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబటి రాంబాబు ఉపయోగించిన అసభ్య పదజాలాన్ని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరక్టర్, ఐటీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్కాశ్రీను తీవ్రంగా ఖండించారు. శనివారం విలేకరుల సమావేశంలో నక్కా శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి గౌరవానికి ప్రతీకైన ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు మాట్లాడిన విధానం పూర్తిగా అనర్హమైనది, నీచమైనది.  ముఖ్యమంత్రి పదవిని కూడా అవమానించే రీతిలో అంబటి రాంబాబు మాట్లాడడం అతని చెడ్డ సంస్కారం, దుర్వ్యవహార రాజకీయాల ప్రతిబింబం మాత్రమే. ఇటువంటి అసభ్య, అశ్లీల భాష వాడే వ్యక్తికి ప్రజాస్వామ్యంలో అసలు స్థానం ఉండకూడదు" అని అన్నారు.ముఖ్యమంత్రిపై ఈ స్థాయిలో దూకుడు చూపిన అంబటి రాంబాబు ని ప్రజలు తిప్పి తిప్పి కొడతారు? ప్రజలు చూసి తీర్పు చెబుతారు. ప్రజల తీర్పు ముందు ఇటువంటి నీచ రాజకీయాలు, బూతు భాషే ప్రయోజనం లేని ఆయుధాలుగా మిగిలిపోతాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆందోళన చెందకుండా ప్రజాస్వామ్య మార్గంలోనే మన ఆవేదనను, మన గౌరవాన్ని కాపాడుకుందాం" అని నక్కా శ్రీను పిలుపునిచ్చారు. అంబటి రాంబాబు వెంటనే తన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, లి  చంద్రబాబు నాయుడుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయనతో పాటు మండల నాయకులు పాల అంకయ్య యాదవ్ పాల్గొన్నారు.

## సంక్షేమం - అభివృద్ధి సమపాళ్లలో చంద్రబాబు పాలన



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 31)**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. చిన్నగంజాం గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య ఆద్వర్యంలో మండల టిడిపి నాయకులు  అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోద వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని పునర్ నిర్మించటంలో చంద్రబాబు సాటి ఏవరు లేరన్నారు.అభివృద్ధి-సంక్షేమం సమపాళ్లలో చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.ధనలక్ష్మి, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెల్లవారంగానే పెన్షన్ల దారులకు లక్ష్మీ తలుపు తట్టింది

# ప్రతి ఇంట్లో పండగ తెచ్చింది

## యాగంటి మల్లికార్జునరావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 31)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆదేశాలతో ఒకరోజు ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం తెల్లవారంగానే మాచర్ల నియోజకవర్గంలో ప్రారంభమైంది.మాచర్ల పట్టణం వివిధ వార్డులో పెన్షన్ పంపిణీ చేశారు. వారితో పాటు మాజీ వార్డు కౌన్సిలర్లు మంజుల వెంకటేశ్వర్లు, బండ్ల శీను, చందు గౌడ్, పిన్నంశెట్టి కృష్ణ, కూటమి నాయకులు, సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా యాగంటి మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లారు తలుపు తట్టారు చంద్రన్న పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇస్తున్నామని ప్రతి పింఛనుదారుల్ని చిరునవ్వుతో పలకరించారు. ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా 19 నెలల పూట మీ పాలనలో ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అధికమిస్తూ ప్రతి అవ్వ ప్రతి తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఆనందంగా ఉండాలన్న మన నేతల సంకల్ప దీక్షతో పెన్షన్ను పంపిణీ చేస్తున్నాం అని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో మన మాచర్ల నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు. ముఖ్యంగా మాచర్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా 10 కోట్లు అభివృద్ధి పనులతో ముందుకు తీసుకు వెళుతున్నాం అని మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి దీవించండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగరవేదం. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం అని యాగంటి పిలుపునిచ్చారు.





# గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "అన్నా" అడుగులు

# పార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం

### కాశీపురం ఎస్సి కాలనీ నందు అన్నా పర్యటన



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామ స్థాయిలో వైఎస్సార్‌సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పాములపాడు గ్రామ పంచాయతీ కాశీపురం ఎస్సి కాలనీ నందు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామ స్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా కాశీపురం ఎస్సి కాలనీ నందు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.






# హెడ్‌కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు

# ఘనంగా సత్కరించిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

### ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించిన ఎస్పీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తుమ్మల సింగయ్య కుటుంబాన్ని శనివారం ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులు ఎదుర్కొంటూ పోలీసు ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. పోలీసు విధుల నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉంటూ విధులపట్ల అంకితభావంతో పనిచేశారన్నారు.జిల్లా పోలీస్ శాఖకు వారు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, గతంలో వారు క్యాష్ రివార్డ్స్ 20, జీఎస్ఈ 50, సేవాపతకం 1 పొందివున్నారు. పోలీసు ఉద్యోగంలో సేవలందించేందుకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. వారి పట్ల ప్రేమ, ఆప్యాయతతో ఉండాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసు శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎస్ఐ తిరుపతి స్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com